జెఈఈ మెయిన్స్‌లో మెరిసిన తేజశ్రీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జెఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌లో ర్యాంకు సాధించిన నేపథ్యంలో విద్యార్థిని తేజశ్రీ ను పలువురు జిఇవో ప్రతినిధులు సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు కెరియర్ ఫైర్, సాయి బాబా, స్టేట్ ప్రెసిడెంట్ మణిశర్మ శర్వాణి విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ సత్యవాణి, టి గోపి లైన్స్ క్లబ్ సెక్రటరీ, స్వరూప్, స్పోక్స్ పర్సన్ పాల్గొని జెఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌లో ర్యాంకు సాధించిన దివ్య తేజస్విని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో దివ్య తేజశ్రీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా 39 మంది విద్యార్థులను దత్తత తీసుకొని విద్యను అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కారణ మైనటు వంటి సద్గుణకి కృతజ్ఞతలు తెలుపుతూ తల్లిదండ్రులు సుధాకర్, కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులను పనిలో పెడితే కఠిన శిక్షలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : 18 సంవత్సరాలు లోపు పిల్లలను పనుల్లో పెట్టరాదని అలా పెట్టినవారిపై కఠిన శిక్షలు వేయటం జరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాధులు అన్నారు. బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగ కొత్తపేట గ్రామంలో గల షాపులు మరియు హోటల్స్‌లతో పాటు ఇంటి ఇంటికి న్యాయసేవలు కార్యక్రమంను మండల న్యాయ సేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జ్ సూచనలపై న్యాయవాధులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాధుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వివిధీ దుకాణాలు, హోటల్స్‌కు వెళ్లి ఎక్కడ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టరాదని తెలిపారు. ఎక్కడ బాలకార్మికులు లేరు అని న్యాయవాధులు తెలుసుకున్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడికి వెళ్లి చదువు అభ్యసించి, వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాలు వేసుకోవాలని, పిల్లల తల్లిదండ్రులు పేదరికం లేదా ఇతర కారణాల వాళ్ళ పిల్లలను పనిలో పెట్టరాదని, బడి ఈడు పిల్లలను పాఠశాలకు మాత్రేమే పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బమ్మిడి నారాయణరావు, కార్యదర్శి యూ.తిరుమలరావు, వెలమల అప్పల నాయుడు, మండల న్యాయసేవా సంఘం సభ్యులు, సీనియర్ న్యాయవాది వై.లక్ష్మణరావు, పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - రణస్థలం : ప్రజల సౌకర్యార్థం ఆర్‌డీఎస్ఎస్ స్కీంలో భాగంగా కొత్తగా వేయుచున్న ప్రత్యేక 24 గంటల విద్యుత్ లైన్ అనుసంధాన పనుల నిమిత్తం రణస్థలం 33/11కెవీ సబ్ స్టేషన్ పరిధిలో గల నగరపాలెం, బండిపాలెం, కంబాలపేట, బంటుపల్లి, తిరుపతిపాలెం, పున్నణపాలెం, సంచాం తదితర గ్రామాలకు రేపు అనగా తేదీ 14-06-2024 న శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నము 03:00 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాకుళం వారు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి బాసట

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం. గొట్టిపిల్లి గ్రామానికి చెందిన వీఆర్వో గొర్లె రమేష్ గునభద్ర గ్రామ సచివాలయ వీఆర్వోగా విధులు నిర్వహించేవారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. కుటుంబ పెద్ద ను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడడంతో, స్పందించిన. తోటి సచివాలయ ఉద్యోగులు లక్ష రూపాయల విరాళాలను సేకరించి, బుధవారం వీఆర్వో రమేష్ కుటుంబానికి అందించారు.

ఏఎంసీ చైర్మన్ రాజీనామా

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ నూతలపాటి.బాబురావు బుధవారం రాజీనామ చేశారు. తన రాజీనామ పత్రాన్ని ఏఎంసీ కార్యదర్శి ఆంధ్రయ్యకు అంద జేశారు. ఇటీవల వైకాపా ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందడంతో ప్రజాతీర్పును గౌరవిస్తూ తన పదవికి రాజీనామ చేసినట్లు తెలిపారు. ఇంతవరకు తనకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శీతల షష్టి

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కపాసుకుద్ది గ్రామములో కొలువైయున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శీతల షష్టి సందర్భంగా దేవాలయ అర్చకులు నిరంజన్ స్వామి,శంకర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శీతల సృష్టి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కళ్యాణ్ చక్రవర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శివపార్వతులకు కళ్యాణం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కోటబొమ్మాళిని అభివృద్ధిచేయాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మండల టిడిపి శ్రేణులు కేంద్ర పౌర విమ నాయానశాఖ మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడుకు బుధ వారం అమరావతిలో కోరారు. కేంద్ర మంత్రిగా ప్రమాణాస్వీకారం చేసిన తురువాత మొదటిసారి వచ్చిన రామ్మోహన్ నాయుడుకు కోటబొమ్మాళి మండల టీడీపీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కోటబొమ్మాళి మండలాన్ని జిల్లాలో గుర్తింపు పొందిన మండలంగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, కోరాడ పెద్ద గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

18న మామిడి కలప బహిరంగ వేలం

విశాలాంధ్ర - మందస : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం పక్కన గల మామిడి చెట్టు చెదలు పట్టిన కారణంగా మే 20 తేదీన కురిసిన వర్షం, ఈదురు గాలులకు కార్యాలయపు భవనం మీద విరిగిపడిపోయినట్లు ఎంపీడీవో ఏ.రఘుపతిరావు తెలిపారు. సంబంధిత చెట్టుకు సంబంధించిన కలపను ఈనెల 18వ తేదీన ఉదయం 11 గంటలకు కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం వేయబడునని బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు 18వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయానికి హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

టీడీపీ కార్యాలయంలో...అభిమానుల సందడి..

విశాలాంధ్ర - పలాస : గన్నవరం సమీపంలో కేసరపల్లి వద్ద తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా బుధవారం పలాస టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన టీవీలో పలాస నియోజక వర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ అధికారులు వీక్షించారు. అనంతరం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి చంద్రబాబు నాయుడు పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాస రావు, పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కలిసి శుభాకాంక్షలు తెలిపిన శైలజ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేయటంతో అమరావతిలో గల ఆయన చాంబర్‌లో టెక్కలి నియోజక వర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు, హరిశ్చంద్ర పురం మాజీ సర్పంచ్, న్యాయ వాధి పూజారి శైలజ అమె అనుచరులతో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే కోటబొమ్మాళి మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి అచ్చెన్నాయుడుకు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజారి తారక్‌సత్యతేజ తదితరులు ఉన్నారు.

ఫారం 16 అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాల వలస సబ్ ట్రెజరీ కార్యా లయ పరిధిలో ఉన్న పెన్షనర్లకు ఫారం 16 లు అందుబాటులో ఉండా లని కోరుతూ ఆముదాలవలస పెన్షనర్స్ అసోసియేషన్ సబ్ ట్రెజరీ అధికారి సువర్ణ రాజుకు వినతి పత్రాన్ని బుధవారం అందించారు. ఎస్ సువర్ణ రాజు ఈ సందర్భంగా బుధవారం నుంచి ఫారం 16 లు అందుబాటులో ఉంటాయని పెన్షనర్లకు వివరించారు. అలాగే పెన్షనర్లు ఇప్పటి నుంచి జూలై 31వ తేదీ లోగా ఈ ఫైలింగ్ చేసుకోవాలని తెలిపారు. సంఘ అధ్యక్ష కార్యద ర్శులు సురవరపు సిమ్మి నాయుడు, బొడ్డేపల్లి జనార్దన్ రావు, గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహన్ రావు, కోశాధికారి హెచ్ వి సత్యనారాయణ తదితరులు ట్రెజరీ అధికారిని కలిసిన వారిలో ఉన్నారు.

మొనాలి మంచు కొండలపై టీడీపీ జెండా రెపరెపలు.... ఎగరవేసిన కొత్తూరు యువకుడు..

విశాలాంధ్ర - కొత్తూరు : హిమాచల్ ప్రదేశ్ మోనాలీ మంచుకొండలపై తెలుగు దేశం పార్టీ జెండా రెపరెప లాడింది శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కుంటి భద్ర గ్రామానికి చెందిన జాయి అప్పల నాయుడు టీడీపీ వీరాభిమాని పార్టీ అధికారంలోకి రావడంతో విహార యాత్రకు వెళ్లి అత్యంత శీతల ప్రదేశం మోనాలీ మంచు కొండలు పై టీడీపీ పార్టీ జెండా ను ఎగురవేశారు.

బాల కార్మిక నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి
జేసీఐ జోన్ కోఆర్డినేటర్ దూసి సంతోష్

విశాలాంధ్ర - అరసవల్లి : బాల కార్మికుల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని జెసిఐ జోన్ కోఆర్డినేటర్ దూసి సంతోష్ పిలుపునిచ్చారు. నగరంలోని చైతన్య సహకార జూనియర్ కళాశాలలో బుధవారం బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ 2002 నుండి ప్రతి సంవత్సరం జూన్ 12న బాల కార్మికులకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావడానికి, వారిని పనిలో కాకుండా బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల కార్మికుల చట్టాలు హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, తద్వారా బాలులను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జెసిఐ శ్రీకాకుళం మెయిన్ వ్యవస్థాపకులు జామి భీమశంకర్, అధ్యక్షులు అనిల్, బి.మధు, మణికుమార్,జై కృష్ణ, పోషక్ కుమార్, ప్రదీప్, బరాటం సంతోష్, మిమిక్రీ శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - పలాస : పలాస మండల రిసోర్స్ కేంద్రం వద్ద బుధవారం పలాస మండల విద్యా శాఖా ధికారులు సిహెచ్ శ్రీనివాసరావు, చెరుకు పల్లి సత్యం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 7315 మంది విద్యార్థులు ఉండగా 64147 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా సుమారు 50 వేలు పాఠ్య పుస్తకాలు వచ్చాయని, వాటిని మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమి కొన్నత, ఉన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా రావాల్సిన పాఠ్యపుస్తకాలు వచ్చిన వెంటనే విధ్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి.బాలరాజు, శివకుమార్, పిఆర్పీలు శేషగిరి, సునీల్, కేశవరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నేల సారం పెంచేందుకు భూసార పరీక్షలు

విశాలాంధ్ర - సోంపేట : ఖరీఫ్‌లో వరి సాగు కోసం నేల యొక్క స్వభావం ఎంతో కీలకమైనదని దాన్ని తెలుసుకునేందుకు భూసార పరీక్షలు నిర్వహించడం ఎంతో ఉపయోగ కరమని మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి పేర్కొన్నారు. భూసార పరీక్షల ద్వారా నేల స్థితిని బట్టి ఎరువులు సిఫార్సు చేయబడతాయని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సంవత్సరానికి మండలంలో 694 మట్టినమూనాలు సేకరణ లక్ష్యంగా వ్యవసాయశాఖ కృషి చేస్తుందని అన్నారు. బారువ ప్రాంతంలో బుధవారం మట్టి నమూ నాల సేకరణ ప్రారంభించారు. సేకరించిన మట్టిని భూసార పరీక్ష కేంద్రానికి పంపించాలని వ్యవసాయ సహాయకులకు సూచించారు. రుతు పవన వర్షాలు కురిసే లోపల లక్ష్యాలు పూర్తి చేయాలని కోరారు.

ఎస్‌జిఎఫ్ సభ్యుల దాతృత్వం

విశాలాంధ్ర - కవిటి : ఎస్‌జిఎఫ్ సభ్యులు దాతృత్వం చాటుకున్నారు. ఈ మేరకు బుధవారం సోంపేటకు చెందిన హేమకు రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ చేయించుకుంటోంది. నిరుపేద కావడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న ఎస్ జి ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆమెకు అందజేశారు. ఆమెకు నెలలు వయస్సు గల ఇద్దరు కవలపిల్లలు ఉన్నారు. దాతలు స్పందించి హేమను ఆర్థికంగా ఆదుకోవాలని ఎస్ జి ఎఫ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుస్థిర పరిపాలన అందించడమే పవన్, చంద్రబాబుల ధ్యేయం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ప్రజా మన్ననలు పొంది సుస్థిర పరిపాలన అందించడమే జనసేన పార్టీ అధినేత మంత్రి పవన్ కళ్యాణ్, దేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకే సాధ్యమని అదే వారి ధ్యేయమని సర్పంచ్ ప్రతినిధులు వాసు, శ్రీధర్ లు అన్నారు. ముఖ్యమంత్రి మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద బుధవారం నాడు కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజల ఆదరభిమానాలతో అత్యధిక స్థానాలలో గెలుపొంది బుధవారం నాడు ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఆయా నాయకులు ఘనంగా నిర్వహించారు. అలాగే మెలీయపుట్టి మండల కేంద్రంలో రాజావీధిలో ఆ పార్టీకి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి నేతృతంలో కేక్ కట్ చేసి పండగ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధులతో పాటు కూటమి పార్టీలకి చెందిన నాయకులు, యువకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మేధాశక్తి పెంచేందుకు స్కాలర్ షిప్ టెస్ట్

విశాలాంధ్ర - పలాస : విద్యార్థుల్లో మేధాశక్తి పెంచేందుకు స్కాలర్ షిప్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని చిన బదాం సాయి శిరీష ఉన్నత పాఠశాల కర స్పాండెంట్ కవిటి భారతి అన్నారు. కాశీబుగ్గ చినబదాం గ్రామ సమీపంలో ఉన్న సాయి శిరీష ఉన్నత పాఠశాలలో ఈ నెల 8న పలాస, వజ్రపుకొత్తూరు, మందస, నందిగాం, రాజాం,ఇచ్ఛాపురం తదితర మండలాల నుంచి 300 మంది విద్యార్థులు సాయి శిరీష ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ సాహితీ స్కాలర్ షిప్ ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించారు. బుధవారం స్కాలర్ షిప్ ట్యాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ట్యాలెంట్ టెస్ట్, వ్యాసరచన తదితర పోటీల్లో విరివిగా పాల్గొనడం ద్వారా మేధాశక్తి పెరుగుతుందని,భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొనేందుకు దోహదపడుతాయన్నారు. అనంతరం గెలుపొందిన బి.దేవాన్ష్ రాం రూ. 5 వేలు, వి.చైతన్య 5 వేలు, ఎస్ వర్షిత్ 5 వేలు, పి ప్రవీణ్ 5 వేలు, సిహెచ్ శ్యామ్ కార్తీక్ 3 వేలు, కె కేధారీష్ 3 వేలు, ఏ హర్షిత 3 వేలు, జి బిందు 3 వేలు, ఇలా 11 మంది విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సాయి శిరీష ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు ఆరోగ్య సలహాలు పాటించాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : గర్భిణులు వైద్యుల సలహాలు పాటించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యంగా ఉంటారని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నందిని పేర్కొ న్నారు. బుధవారం నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో జెమ్స్ ఆధ్వర్యంలో 47 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని గర్భిణులు పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, తీసుకోవలసిన పౌష్టికాహారం గర్భిణులకు తెలిపారు. అలాగే సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెమ్స్ ఆధ్వర్యంలో 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నౌపడ వైద్యాధికారిణి ఓ.పరిమళ, సంతబొమ్మాళి వైద్యాధికారిణులు డాక్టర్ సంధ్యారాణి శివరంజని, జెమ్స్ వైద్యాధి కారిణులు గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ మాలతి, మేనేజర్ చిన్నారావు, ఏరియా మేనేజర్ అప్పన్న, పీఆర్ఓ రమేష్ బాబు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల రికార్డులు తనిఖీ చేసిన ఎంఈఓ ధనుంజయ మజ్జి

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రంలో గల ఎస్విజే, శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను మండల విద్యాధికారి ధనుంజయ మజ్జి, బోరివంక రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్ఎం సనపల రామకృష్ణ, శివరాం ప్రసాద్ పాడిలతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు 2023౹ 2024 ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులు, పాఠశాల రికగ్నిషన్, విద్యార్థుల స్ట్రెంత్ రికార్డులు పరిశీలించారు.సంతృప్తి వ్యక్తం చేశారు. పలు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ విజయ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి ప్రసాద్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సంతోష్, శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి,ఏవో రాణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు సీఎం పదవితో శివునికి అభిషేకాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతీ పరమేశ్వరులు ఆలయంలో బోరుభద్ర గ్రామానికి చెందిన వల్లభ నరసింహమూర్తి కోరిక మేరకు అభిషేకాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం రోజున పార్వతీ పరమేశ్వరులకు 108 కొబ్బరికాయలతో అభిషేకం చేస్తానని, ముందుగా నిర్ణయించుకున్న మేరకు ఈ అభిషేకాలు నిర్వహించినట్లు బోరుభద్ర మాజీ ఎంపీటీసీ వల్లభ వసంతరావు తెలిపారు. ఈ మేరకు వల్లభ నరసింహమూర్తితో పాటు బోరుభద్ర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమా నులుతో పాటు, ఇతర గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బోరుభద్ర శివాలయంలో కొబ్బరికాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బోరుభద్ర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్, ఎంసెట్లో మెరిసిన విద్యార్థినికి సత్కారం

విశాలాంధ్ర - కవిటి : జేఈఈ మెయిన్స్, ఎంసెట్ లో మెరిసిన విద్యార్థిని మార్పు సాయిస్ఫూర్తికి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. విద్యార్థిని సాయిస్ఫూర్తి ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్‌లో 6728 ర్యాంకు, ఏపీ ఎంసెట్‌లో 2364 ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా బుధవారం శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థిని మార్పు సాయిస్ఫూర్తి కి కళ్యాణి స్కూల్ కరస్పాండెంట్ లోల్ల రాజేష్, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజేష్ మాట్లాడుతూ ప్రైమరీ విద్య నుంచి ఉన్నత విద్య వరకు శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో చదివి కవిటి మారుమూల ప్రాంతం నుంచి కార్పొరేట్ వాళ్లకి దీటుగా ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ మాదిన రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వీధుల్లో వ్యర్థాల పూడికల నిర్వహణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పొందూరు : స్థానిక మేజర్ పంచాయితీ పరిధిలో పురవీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాల పూడికలు సక్రమంగా చేయాలని పొందూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. బుధ వారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడారు. వ్యర్థాలను సేకరించడం, వేరు చేయడం, శుద్ధి చేయడం వంటి ప్రక్రియలు సరైన పద్దతిలో చేయాలని సూచించారు. డంపింగ్ యార్డులు నిర్వహణలో లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణలో లోపాలు వలనే డెంగీ మలేరియా వ%శీ%టీ అంటు వ్యాధులు ప్రబలుతున్న దృశ్యసంబంధిత అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. ప్లాస్టిక్ ముప్పు పొంచి ఉందని, వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ సదస్సులో సర్పంచ్ రేగిడి లక్ష్మి, న్యాయవాదులు న్యాయవాదులు బ్రహ్మాజి, కె.క్రిష్ణారావు, ఎం.రాము, పంచాయతీ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

శివ సాగర్ బీచ్‌లో మిరాజ్ సినిమా షూటింగ్ సందడి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : కెఎంసి ప్రొడక్షన్స్ బ్యానర్ పై మిరాజ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. బుధవారం అక్కపల్లి శివసాగర్ బీచ్ పరిసరాలలో సినిమా షూటింగ్ తో సందడి వాతావరణం నెలకొంది. అమాయకులైన ఇద్దరికి సముద్రం నుండి కొట్టుకు వచ్చిన ఒక మూట దొరికడంతో వారి జీవితాలు ఎలా మలుపులు తిరిగిందనే ఇతివృత్తంతో తీస్తున్న సినిమా అనేక మలుపులతో ఆకట్టుకుంటుంది. ఈ చిత్రానికి దర్శకుడు సత్యదేవ్, నటీనటులు కుమార్ నాయక్, రమేష్ యాదవ్, చైల్డ్ ఆర్టిస్ట్ కార్తీక్, హీరో చరణ్‌లు నటిస్తున్నారు. మేకప్ తార, ప్రొడక్షన్ తామాడ ప్రదీప్, కో ఆర్డినేటర్ తామాడ శాంతారావు, అసిస్టెంట్ డైరక్టర్ శరత్, నర్రా ప్రసాద్, పత్రి తాతారావు పాల్గొన్నారు.

కనక దుర్గమ్మను దర్శించుకున్న కొత్తూరు టీడీపీ నేతలు

విశాలాంధ్ర - కొత్తూరు : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అలాగే శ్రీకాకుళం ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం నియోజక వర్గం ఎమ్మెల్యేగా మామిడి గోవిందరావు గెలవాలని గెలిచాక. కనక దుర్గ అమ్మవారిని కొత్తూరు టీడీపీ నేతలు మొక్కు కున్నారు. ఈ రోజు ఆ మొక్కును తీర్చుకోవడానికి విజయవాడ కనక దుర్గమ్మ వారిని దర్శించికున్న టీడీపీ నేతలు. లోతుగెడ్డ తులసి వర ప్రసాద్‌రావుతో పాటు కోయిలాపు సంజీవ్‌రావు, రేగేటి కన్నాయ్య స్వామి, మెండ సుదర్శనరావు, పడాల వెంకట కృష్ణ మొదలగు వారు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ పనులు

విశాలాంధ్ర-జలుమూరు: మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న వ్యవసాయ ఖరీఫ్ సీజన్ గాను గ్రామస్థాయిలో వ్యవసాయ భూముల్లో ముమ్మరంగా గత రెండు రోజులుగా పనులు ప్రారంభమయ్యాయి. తొలకరి జల్లు కురిసే వరకు భూములను దుక్కిలతో సాగు చేస్తున్నారు. భూమి మెత్తదనం కోసం. వర్షపు జల్లు పడవగానే విత్తనాలు పోయేటి కోసం. భూమిని సాగు చేస్తున్నారు. చాలా గ్రామాల్లో ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి.

రాష్ట్ర మంత్రి వర్గంలో కళింగ వర్గానికి చోటు కరువు

- హ్యాట్రిక్ కొట్టిన అశోక్ కు, స్పీకర్ పై గెలిచిన కూన రవికుమార్ కు మొండి చేయి

- వైసిపి లోనే కళింగ కు సముచిత స్థానం అంటున్న కళింగు లు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కూటమి ప్రభుత్వం లో జిల్లాలో ఉన్న కళింగ సామాజిక వర్గానికి మంత్రి వర్గం లో చోటు లేక పోవడం తో ఆ వర్గం నిరాశ చెందింది. జిల్లా లో చరిత్ర కలిగిన ఈ వర్గానికి కూటమి ప్రభుత్వం లో మంత్రిగా స్థానం లేకపోవడం తో జిల్లా లో చర్చనీయాంశ గా మారింది. జిల్లాలో ఎక్కువగా ఉన్న కళింగ సామాజిక వర్గం వ్యక్తులకు అతీతంగా పార్టీ నీ గౌరవించి టీడీపీ విజయం లో కీలక పాత్ర పోషించిన మంత్రి వర్గం లో సముచిత స్థానం ఇవ్వక పోవడం తో వైసిపి లోనే కళింగ లకు సముచిత స్థానం లభించిందని బాహాటంగా చెబుతున్నారు. ఇచ్ఛాపురం నుంచి వరుసగా మూడు సార్లు ఎన్నికైన బెందాలం అశోక్ కు ఆ అర్హత చాలదా అంటూ ప్రశ్నిస్తున్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం పై గెలిచిన కూన రవికుమార్ గత వై సీ పీ ప్రభుత్వ హయాం లో నిర్బంధం ఎదుర్కోవడం కూడా టీడీపీ పెద్దల దృష్టి లో లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షునిగా ఎనలేని సేవలు చేసి జిల్లా పార్టీ పటిష్ట తకు కృషి చేసి కళింగ వర్గం టీడీపీ వైపు మొగ్గు చూపడం లో కీలక పాత్ర పోషించిన రవికుమార్ కు కనీస గుర్తింపు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి వెళ్లిన ఈ వర్గం అశోక్, రవికుమార్ లకు స్థానం లేకపోవడం తో వెనుదురుగినట్లు సమాచారం. కళింగ వర్గానికి వైసిపి లోనే సముచిత స్థానం లభిస్తుందని బాహాటంగా అంటున్నారు. గతం లో స్పీకర్ పదవి తో పాటు ఎమ్మెల్సీ పదవి తో కలింగులకు వైసీపీ పెద్దపేట వేసిందని, ఈ ఎన్నికల్లో కూడా ఎంపీ అభ్యర్థిగా ముగ్గురిని అసెంబ్లీ అభ్యర్థులుగా అవకాశం కల్పించిన వైసీపీని తిరస్కరించడం తప్పు చేశామని ఆ వర్గంలో వినబడుతున్న మాట. ఈ జిల్లాలో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలకు రావాలన్నా కళింగ సామాజిక వర్గం ఓట్ల కీలకమని ఈసారి ఈ సామాజిక వర్గం టిడిపికి జై కొడితే టిడిపి పెద్దలు కళింగులకు ఇచ్చిన గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ వర్గం మాత్రం రాష్ట్ర క్యాబినెట్లో కలింగులకు స్థానం లేకపోవడంతో కొంత అసహనంలోనే ఉన్నారని చెప్పాలి.

మందసలో నీటి కొరత.. పని చేయని మంచినీటి పథకం

విశాలాంధ్ర - మందస : మేజర్ పంచాయతీ మందస లో ప్రజలు తాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మంచి నీరు దొరకక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో గల 14 వార్డులలో సుమారు 20000 జనాభా నివ సిస్తున్నారు. పంచాయతీ పరిధిలో మందస, చిన్న బరంపురం, మేఘమాల గ్రామాలు ఉన్నాయి.గత ఏడాది సుమారు 10కోట్ల రూపాయలతో నిర్మించిన పైపు లైన్లు ద్వారా మంచి నీటి సరఫరాకై ప్రతి ఇంటి ముందు ఏర్పాటు చేసిన కుళాయిలు తొంబై శాతం వరకు పని చేయడం లేదు. వీదుల్లో ఉన్న మెగా రక్షిత మంచినీటి పథకంకు సంబంధించి కుళాయిల పైపులైన్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. గత రెండు ఏళ్ళుగా తాగు నీరు సమస్యతో ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నప్పటికి సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తుంది.ప్రజలు పిర్యాదులు చేసిన పత్రికల్లో నీటి సమస్యపై వార్తలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఖతారు చేయడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.అలాగే మిని రక్షిత మంచినీటి పథకం వద్ద నాసి రకం అయిన మోటర్లు బిగించడం వలన తరచూ పాడై పోయి మరమ్మత్తులకు గురవుతున్నాయి. .పేరుకే శుద్దజలంకు సంబంధించి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసిన అవి పనిచేయడం లేదు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ జాడ కనిపించలేదు.ప్రజలు దాహార్తిని తీర్చేందుకు కోట్ల రూపాయల నీటి పథకాల పనులకు వెచ్చించిన ప్రయోజనం లేకుండా పోయిందన్నా ఆవేదన ప్రజల్లో చోటుచేసుకుంది.నీటి పథకాలు నిర్వ హణపై పూర్తి స్థాయి నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నరన్నా విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం లో టెక్కలి ఎంఎల్ఏ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చె న్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలో జరిగిన ఈ వేడుకలో అచ్చెన్న రాష్ట్ర మంత్రిగా కూటమి ప్రభుత్వం లో ప్రమాణ స్వీకారం చేశారు. కుల సమీకరణలు, టీడీపీ బలోపేతం కి కష్టపడిన వారిని మంత్రి వర్గం లో కి తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో రాజకీయ కక్షలతో జైలు కు వెళ్లిన అచ్చెన్నను ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాముఖ్యత ఇచ్చి మంత్రి వర్గం లో తీసుకోవడం తో జిల్లా టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కేంద్ర మంత్రి గా అవకాశం కల్పించిన తరువాత అచ్చెన్న కు రాష్ట్ర క్యాబినెట్ లో చోటు దొరకదు అనే మాట వినిపించినప్పటికీ అనూహ్యంగా జిల్లా నుంచి ఒక్క అచ్చెన్నాయుడు కే మంత్రి గా అవకాశం కల్పించడం ఆయన పై పార్టీ కి ఉన్న నమ్మకం, ఆయన శ్రమకు ఫలితం అని టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు జిల్లా ప్రముఖులు అచ్చెన్న కు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

పలు గ్రామాల్లో మలేరియా వారోత్సవాలు

విశాలాంధ్ర - జలుమూరు : మలేరియా వారోత్సవాల్లో భాగంగా జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి చల్లవానిపేట జగనన్న కాలనీలో బుధవారం వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మలేరియా వారోత్సవాలు జరిగాయి. రానున్న సీజన్లో వచ్చే వ్యాధులపై అప్రమత్తం. పరిసరాలు పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. అచ్చుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి కొమనాపల్లి గ్రామంలో ఈ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారులు చిన్న రాజులు. నాయుడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గొల్లవూరు సర్పంచ్ నాని

విశాలాంధ్ర - నందిగాం : ఎన్డీఏ కూటమి ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒకరు. అయితే ఆయన నియోజకవర్గానికి చెందిన నందిగాం మండల నాయకులు బుధవారం గొల్లవూరు సర్పంచ్ నాని ఆధ్వర్యంలో మంత్రి అచ్చెన్నాయుడును విజయవాడ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో టీడీపీ మండల కోఆర్డినేటర్ లీలాకుమార్, ప్రగడ బాలకృష్ణ, రాజేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మంత్రిని కలిసిన టెక్కలి మండల టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - టెక్కలి : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు మంత్రి పదవి రావడంతో టెక్కలి మండల నాయకులు బుధవారం అమరావతిలో తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అమరావతికి చేరుకున్న టెక్కలి నాయకులు క్యాబినెట్లో మంచి హెూదా గల పదవి దక్కుతుందని ఆశించి ముందస్తుగా అచ్చెన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో బగది శేషు, పొలాకి చంద్రశేఖర రావు, చింతాడ కృష్ణారావు, బగాది హరి, మదన్, ప్రీతీష్, దల్లి ప్రసాద్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

రామోజీకి జర్నలిస్టులు ఘన నివాళి...

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఈనాడు గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి సంతాప సూచకంగా ఆమదాలవలస పట్టణానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘన నివాళి చేపట్టారు. పట్టణం మెయిన్ రోడ్ లో గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడు తూ పత్రికా రంగానికి మూల పురు షుడని గ్రామీణ స్థాయికి పత్రికను చేర్చి పాఠకులకు అందించిన ఘనత రామోజీరావు కి దక్కుతుందన్నారు. రామోజీరావు వ్యక్తి కాదని ఒక వ్య వస్థని ఆయన సేవలు కొనియాడా రు. ఈనాడు ఈటీవీ ఏర్పాటుచేసి సమాచార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని రామో జీ ఫిలిం సిటీ ప్రపంచానికే తలమాని కమని, ఎన్నో సంస్థలు నెలకొల్పి లక్ష లాది మందికి జీవన ఉపాధి కల్పించా రని ఈ సందర్భంగా జర్నలిస్టులు సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయ న మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు టి. ధనుంజయ రావు తాంర్ద అప్పలనాయుడు జర్నలిస్ట్ సంఘం నాయకులు గురుగుబెల్లి ప్రసాదరావు పి. పూర్ణ రావు తో పాటుగా పాత్రికేయులు బి. అప్పల నాయుడు గంగవరపు వెంకట కామేశ్వర శర్మ డి. శ్రీనివాసరావు వి.జగ్గు నాయుడు న్యాయవాది బి.మోహనరావు. పలువురు జర్న లిస్టులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం : డిఎం అండ్ హెచ్ఓ

విశాలాంధ్ర - పోలాకి : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల పైన అవగాహన కల్పించు కుని పరిశుభ్రతతోనే ఆరోగ్యం బాగుంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. బుధవారం జోగంపేటలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం వాతావరణం వలన గ్రామాలలో పరిశుభ్రతపై దృష్టిసారించాలని సూచించారు.ఆరోగ్య విషయాలపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించి పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.ప్రస్తుత ఉష్ణోగ్రత వలన రోజుకి నాలుగు నుంచి ఐదు లీటర్లు మంచినీరు త్రాగాలని సూచించారు.ప్రతి ఇంటిలో విలాస వస్తువుగా ఉన్న ఫ్రిడ్జ్ ను సక్రమంగా వినియోగించుకోవాలని కనీసం వారానికి ఒకసారి పరిశుభ్రత పాటించి శుద్ధి చేయాలని చెప్పారు.జిల్లా మలేరియా అధికారి పీవి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రత పాటించి పారిశుధ్య కార్యక్రమాలుమెరుగుపరచాలని చెప్పారు.దోమలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నివారణ చర్యలకు కృషి చేయాలని కోరారు.దోమల నివారణకు వారానికి రెండుసార్లు ఫోగింగ్ చేయడం వలన మంచిదని చెప్పారు.వర్షపు నీరు నిల్వ లేకుండా ఇంకిడి గుంతలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు.కార్యక్రమంలో గుప్పెడుపేట వైద్యులు సహాయకులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

అచ్చెన్నకు మంత్రి పదవి రావడంతో సంతోషంతో రక్తదానం

విశాలాంధ్ర - టెక్కలి : టిడిపి, జనసేన కార్యకర్తలు, అభిమానులు కింజరాపు అచ్చెన్నాయుడకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో అభిమానులు, కార్యకర్తలు ఆనందంతో టెక్కలి సీనియర్ టిడిపి నాయకులు వాళ్ల వసంత్ నేతృత్వంలో అభయం యు వజన సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అభయం సేవ సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస రావు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేసినట్లే అని అన్నారు. రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు కోళ్ల వసంత్, డాక్టర్ బి.సునీత చేతుల మీదుగా రక్తదాన దాతలకు సర్టిఫికెట్లు అందించారు.